DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, డిసెంబర్ 18, 2025

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఊరట

- అనర్హత పిటిషన్‌ను కొట్టివేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- నిరాశలో ఉపఎన్నిక ఆశావహులు, బీఆర్ఎస్ శ్రేణులు
- పినపాకను వదిలి భద్రాచలంపై కన్నేసిన రేగా కాంతారావుకు షాక్


8 లో

## భద్రాచలంలో గ్యాంగ్ వార్



- పట్టపగలే దారుణ హత్య
- నడిరోడ్డుపై సీసాలు, స్క్రూడ్రైవర్ తో మూకుమ్మడి దాడి
- ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మొదలైన వాగ్వాదం
- ఇరువర్గాల మధ్య ఘర్షణ
- విచక్షణ కోల్పోయి ప్రాణం తీసిన వైనం
- భయం గుప్పిట్లో భద్రాచల వాసులు

8 లో




## రేవంత్ వ్యూహం

# పంచాయితీలు హస్త గతం

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తుది దశ పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి తన రాజకీయ బలాన్ని నిరూపించుకుంది. గ్రామస్థాయిలో కాంగ్రెస్ లోతుగా చొచ్చుకుపోయిందనే విషయానికి తుది విడత ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా నిలిచాయి. ముఖ్యంగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం కాంగ్రెస్ ఘన విజయం సాధించగా, అనేక చోట్ల బీఆర్ఎస్ దరిదాపుల్లో కూడా కనిపించకపోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది.

- హైదరాబాద్, డిడి 9 వార్త

- తుది దశ పోరులో కాంగ్రెస్ విజయం
- గ్రామ రాజకీయాల్లో సత్తా చాటిన కాంగ్రెస్
- రేవంత్ పాలనపై ప్రజల్లో పెరిగిన నమ్మకం
- ఏజెన్సీ ప్రాంతాల నుంచీ మేజర్ పంచాయతీల వరకూ కాంగ్రెస్ జైత్రయాత్ర


### తెలంగాణ పంచాయతీ ఎన్నికల ఫలితాలు..

| దశ /మద్దతు పార్టీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | భాజపా | ఇతరులు |
|---|---|---|---|---|
| తొలి దశ 4227 /4236 | 2331 | 1168 | 189 | 539 |
| రెండో దశ 4325 /4332 | 2245 | 1188 | 268 | 624 |
| మూడో దశ 4145 /4159 | 2246 | 1162 | 246 | 491 |
| మొత్తం 12697 /12727 | 6822 | 3518 | 703 | 1654 |

రాష్ట్రవ్యాప్తంగా

**3,752** గ్రామపంచాయతీలు

**28,410** వార్డు స్థానాలు



9 లో

# సీతక్క.. సమర భేరి

- గ్రామాల్లో సీతక్కకి రెడ్ కార్పెట్
- రేవంత్ అన్నకి సీతక్క గిఫ్ట్
- మూడు మండలాల్లో 30 స్థానాలు కైవసం
- ఎనిమిది స్థానాలకే పరిమితమైన బిఆర్ఎస్
- వెంకటాపురం వాజేడుకి కలిసొచ్చిన తెల్లం, బాలసాని పర్యటన

*మూడో దశలో ములుగు హస్త గతం*

పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

2 లో

సీతక్క చివరి రోజు పర్యటనతో ములుగు జిల్లా రాజకీయ చరిత్రలో మూడో దశ పంచాయితీ ఎన్నికలు కీలక మలుపుగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ ఈ దశలో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శిస్తూ ములుగును హస్తగతం చేసుకుంది. గ్రామగ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది.వెంకటాపురం వాజేడు మండలాల్లో భద్రాచలం ఎం ఎల్ ఏ నిరంతర పర్యవేక్షణ,పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది సీతక్క చివరి రోజు పర్యటనతో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లిందనే చెప్పవచ్చు..

వాజేడు, డీడీ9 వార్త :




# సీతక్క సమర భేరి

- మూడో దశలో ములుగు హస్త గతం
- పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్
- గ్రామాల్లో సీతక్క కి రెడ్ కార్పెట్
- రేవంత్ అన్న కి సీతక్క గిఫ్ట్
- మూడు మండలాల్లో 30 స్థానాలు కైవసం
- ఎనిమిది స్థానాలకే పరిమితమైన బిఆర్ఎస్
- వెంకటాపురం వాజేడుకి కలిసొచ్చిన తెల్లం,బాలసాని పర్యటన



**వాజేడు, డీడీ9 వార్త :** సీతక్క చివరి రోజు పర్యటనతో ములుగు జిల్లా రాజకీయ చరిత్రలో మూడో దశ పంచాయితీ ఎన్నికలు కీలక మలుపుగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ ఈ దశలో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శిస్తూ ములుగును హస్తగతం చేసుకుంది. గ్రామగ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది.వెంకటాపురం వాజేడు మండలాల్లో భద్రాచలం ఎం ఎల్ ఏ నిరంతర పర్యవేక్షణ,పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది సీతక్క చివరి రోజు పర్యటనతో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లిందనే చెప్పవచ్చు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన ఆదరణ స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా మంత్రి సీతక్కకు గ్రామాల్లో లభించిన స్వాగతం 'రెడ్ కార్పెట్' స్థాయిలో ఉండటం విశేషం. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను ఆలకించిన సీతక్క ప్రచార శైలి కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీతక్క ఇచ్చిన రాజకీయ 'గిఫ్ట్'గా కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మూడో దశ ఎన్నికల్లో మూడు మండలాల్లో మొత్తం 30 పంచాయితీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం విశేషం. ఇది పార్టీ గ్రామస్థాయిలో ఎంత బలంగా పాతుకుపోయిందో చెప్పే స్పష్టమైన సంకేతం. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితమై తీవ్ర నిరాశను ఎదుర్కొంది. ఒకప్పుడు జిల్లాలో బలమైన పట్టున్న బిఆర్ఎస్‌కు ఇది పెద్ద ఎదురు దెబ్బగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్ పరాజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా స్వతంత్ర అభ్యర్థులు నిలిచారు. బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న ఓటు బ్యాంక్ భారీగా చీలిపోవడం పార్టీ కొంపముంచిందని స్థానిక నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. స్వతంత్రుల పోటీ వల్ల ఓట్లు చీలిపోవడంతో అనేక చోట్ల కాంగ్రెస్‌కు లాభం చేకూరింది. మొత్తానికి మూడో దశ పంచాయితీ ఎన్నికలు ములుగు జిల్లాలో రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పట్టు మరింత బలపడగా, బిఆర్ఎస్ పునరాలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాబోయే రోజుల్లో ఈ ఫలితాలు జిల్లా రాజకీయాలపై ఎలా ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.



వాజేడు మండల
సీనియర్ నాయకులు
దంతులూరి ప్రసాద్ రావు



## వాజేడు మండలంలో సైతం కాంగ్రెస్ విజయ ఢంకా మోగించింది

## 17 స్థానాలకు గాను 12 కాంగ్రెస్ విజయం సాధించింది


బీఆర్ఎస్ కేవలం రెండు మాత్రమే గెలిచింది ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఒకటి బీజేపీ బోణీ కొట్టింది కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రావు సారథ్యంలో వాజేడు కాంగ్రెస్ కైవసం అయ్యింది, మండల అధ్యక్షుడు కాకర్లపూడి విక్రాంత్,కాకర్లపూడి కళ్యాణ్ లు కాంగ్రెస్ జండా ఎగరవేయడంలో ముఖ్య భూమిక పోషించారు




























## ములుగు జిల్లా వాజేడు మండలంలోని 17 గ్రామ పంచాయితీ లలో గెలుపొందిన విజేతలు వీరే

1. టేకులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చిడెం బాలకృష్ణ (కాంగ్రెస్),
2. చంద్రుపట్ల పంచాయతీ సర్పంచ్ గా అనుమల సంధ్యా రాణి (కాంగ్రెస్),
3. కృష్ణాపురం సర్పంచ్ గా పూనెం విజయబాబు (కాంగ్రెస్),

04. పేరూరు సర్పంచ్ గొడ్డె సరోజినీ దేవి(స్వతంత్ర),

05. అయ్యవారి పేట సర్పంచ్ గా మడకం బెనిని( బి ఆర్ ఎస్),

06. ధర్మవరం సర్పంచ్ గా కాక సుమతీ ( కాంగ్రెస్ ),

07. చింతూరు సర్పంచ్ గా తెల్లం సుమంజలి ( బి ఆర్ ఎస్),

08. చెరుకూరు సర్పంచ్ గా వాసం రాజబాబు( కాంగ్రెస్ ),

09. పెద్ద గొల్లగూడెం సర్పంచ్ గా బీరబోయిన పార్వతి( స్వతంత్ర ),

10. గుమ్మడి దొడ్డి సర్పంచ్ గా బోదేబోయిన భరత్ (కాంగ్రెస్ ),

11. దూలపురం సర్పంచ్ గా విజయ లక్ష్మి(కాంగ్రెస్),

12. కొంగాల సర్పంచ్ గా అలం కల్యాణి ( కాంగ్రెస్),

13. మురుమురు సర్పంచ్ గా మడకం సుభద్ర ( కాంగ్రెస్),

14. వాజేడు నాగరం సర్పంచ్ గా బోదేబోయిన స్వరూప (కాంగ్రెస్),

15. పూసూరు సర్పంచ్ గా డబ్బకట్ల సుమన్ (కాంగ్రెస్ ),

16. చీకుపల్లి సర్పంచ్ గా గొంది సత్యనారాయణ (ఇండి పెండెంట్),

17. ఎడ్జర్లపల్లి సర్పంచ్ గా అట్టం మమత ( బీజెపి)

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే..

- **ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం..**
- **అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు..**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం రోజున మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలం తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడుదలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని నేడు బుధవారం రోజున జరుగుతున్న మూడోవ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీ లకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకుపోతుందని రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**భూపాలపల్లి డిసెంబర్ 17 ( డిడి 9 వార్త )**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం నాడు కాటారం మండలంలోని సుందర్ రాజుపేట, కాటారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన పోలింగ్ శాంతియుతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కాటారం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లెక్కింపుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహాదేవపూర్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎస్పీ సంకీర్త్ తో కలిసి పోలింగ్, ఓట్లు లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చు

**డిడి 9 వార్త**
**మహబూబాబాద్ జిల్లా:**

ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 18 వ తేధి నుండి 31 వ తేధి వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమము లో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి వంశ పారం పరంగా వచ్చే వ్యాధి కాదని, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స ఉచితంగా లభిస్తుందని తెలిపారు.



# నేడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు ఘనంగా సన్మానం...

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ గా గెలుపొందిన వారికి నేడు సెంట నరి కాలనీ, INTUC శ్రీ పాద భవనం నందు సర్పంచులు ,ఉపసర్పంచులు మరియు వార్డు సభ్యులకు మంతిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుంది అని రోడ్డ బాపన్న రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సెంటేనరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామ శాఖ అధ్యక్షులతో పాటు,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అన్ని విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.



# మంత్రిని కలిసిన జిల్లా యువజన నాయకులు గొర్రె నరేష్ యాదవ్

- **యువత ఉపాధి సమస్యలపై మంత్రికి వినతి...**

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు గొర్రె నరేష్ యాదవ్, ఆద్వర్యం లో ఎరుకల బాబురావు, తొట్ల నాగేంద్ర ప్రసాద్ యాదవ్ లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మైదానాల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలపై వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ, రామగిరి మండలంలో ఉన్న యువతకు సరైన అవకాశాలు లభిస్తే ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. మంత్రి స్పందిస్తూ, సమస్యలను సవివరంగా పరిశీలించి ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరామగిరి మండలానికి చెందిన పలువురు యువజన నాయకులు పాల్గొన్నారు.

# అయిలి మధు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**మంథని డిసెంబర్ 17; (డిడి 9 వార్త);**

రామగిరి మండలం సెంటనరీకాలనీ లో సాయిరాం గార్డెన్ యజమాని అయిలి మధు కు ఇటీవల శస్త్ర చికిత్స జరుగుగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రామగిరి మండల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకేష్ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదరి సత్యనారాయణ గౌడ్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.





## పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

రామగిరి, కమాన్ పూర్ మండలల పరిధిలో పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బాధిత కుటుంబాలను పరామర్శించారు. రాజాపూర్ గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పెద్దపల్లి రాజేషం (పోతరాజుల రాజేషం) మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల మరియు గులాబి కండువా కప్పి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని, ముస్త్యాల గ్రామంలో గోశిక సురేష్ మరణించగ వారి అంతిమ యాత్ర లో పాల్గొని వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు అదే గ్రామంలో గోశిక పోశం,కన్నం రాయపోష్,పెనుగొండ. రాములు, సుందిళ్ళ కావ్య శ్రీ లు ఇటివల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్య నారాయణ గౌడ్, రామగిరి మండలం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేష్ రవీందర్, మెడగొని రాజన్న గౌడ్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## కల్వారి చర్చి లో క్రిస్మస్ సంబరాలు

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

ముత్తారం మండల కేంద్రం లోని కల్వరి మందిరం లో

మంథని పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు మంథని నియోజకవర్గ ప్రెసిడెంట్ ఐతు. డేవిడ్ మాట్లాడుతూ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో మంథని పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు శనిగరపు జయరాజ్ జనరల్ సెక్రటరీ అశోక్.కన్నూరి కోశాధికారి ఆరమల్ల.దైవకృపాకర్ సభ్యులు చెరుకు సుదర్శన్ కాసిపేట.జోసప్ మంథని. నవీన్ మరియు కాసిపేట. ఎస్తేర్ లు పాల్గొన్నారు

## కారు బోల్తా ఒకరి మృతి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండల నర్సాపూర్ మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై చల్లా రాజు తెలిపిన వివరాల ప్రకారం... భూపాలపల్లి సింగరేణి లో పనిచేస్తున్న అల్వాల దేవేందర్ తన సొంత గ్రామమైన నర్సంపేట మండలం గురిజాల కు ఓటు వేసేందుకు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో అతడి భార్య అపర్ణ అక్కడికక్కడే మృతిచెందింది. స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.



# మానేరు సాక్షిగా నాసిరకం పనుల బట్టబయలు

- **మానేరు మీద కోట్ల చెక్‌డాం ఫెయిల్.. నిర్లక్ష్యమా? దోపిడీనా? విధ్వంసమా?**

**మంథని డిసెంబర్ 17(డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని అడవి సోమన్‌పల్లి గ్రామ శివారులో మానేరు నదిపై కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్‌డాం ఈరోజు ఒక్కసారిగా పెరిగిన వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోవడం తీవ్ర సంచలనంగా మారింది. రైతుల నీటి అవసరాలు, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా నిర్మించిన ఈ చెక్‌డాం ఇలా అకస్మాత్తుగా కూలిపోవడంతో నియోజకవర్గం అంతటా అనుమానాలు, చర్చలు మొదలయ్యాయి.



ఇటీవలి రోజులుగా మానేరు పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో నదిలో వరద ఉధృతి పెరిగింది. అయితే, సాధారణ వరదకే చెక్‌డాం తట్టుకోలేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నిర్మాణం ఇలా నిమిషాల్లో కొట్టుకుపోవడం వెనుక నాసిరకం పనులే కారణమా? లేక పనుల పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యమా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**పెద్దపెల్లి ఘటనతో అనుమానాలు మరింత బలంగా**

ఇటీవలే పెద్దపెల్లి నియోజకవర్గంలోని ఓదెల వద్ద చెక్‌డాం ఫెయిల్ అయిన ఘటన ఇంకా ప్రజల మదిలో తాజాగానే ఉంది. ఆ ఘటన మరువకముందే మంథని నియోజకవర్గంలో మరో చెక్‌డాం కూలిపోవడం ఇది యాదృచ్ఛికమా? లేక వ్యవస్థాపక లోపాల పరంపరా? అన్న అనుమానాలకు తావిస్తోంది. కొందరు స్థానికులు అయితే విధ్వంసకారుల పాత్ర కూడా ఉండొచ్చా? అంటూ బహిరంగంగానే చర్చిస్తున్నారు.

**రైతులకు తీరని నష్టం**

చెక్‌డాం ధ్వంసంతో మానేరు పరివాహక ప్రాంతంలోని పంట భూములకు, భూగర్భ జలాల రీచార్జ్‌కు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇది ఉంటే మా బోర్లు నిండేవి, పంటలకు నీరు ఉండేది... ఇప్పుడు అన్నీ కోల్పోయాం" అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విచారణకు డిమాండ్**

ఈ ఘటనపై సాంకేతిక విచారణ చేపట్టాలని, నిర్మాణంలో వాడిన మెటీరియల్ నాణ్యత, డిజైన్ ప్రమాణాలు, పర్యవేక్షణ వివరాలను బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తప్పిదాలు తేలితే కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సిందే అన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

ఒకవైపు అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు వెచ్చిస్తుండగా, మరోవైపు ఆ నిర్మాణాల భద్రతపై ప్రశ్నార్థకం నెలకొనడం ప్రభుత్వ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. అడవి సోమన్‌పల్లి చెక్‌డాం ఘటనపై తీసుకునే చర్యలే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు చెక్ పెడతాయా? లేక ఇది మరో ఫైల్‌గా మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

**భూపాలపల్లి డిసెంబర్ 17 ( డి డి 9 వార్త )**

జిల్లాలోని కుష్టు వ్యాధిగ్రస్తులను ఇంటింటి సర్వే ద్వారా గుర్తించాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ సూచించారు. బుధవారం నాడు ఆయన ఇంటింటి సర్వే తో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ జిల్లాలో వైద్యాధికారులతో లెప్రసీ సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 18 నుంచి 31 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్టి వ్యాధి చర్మానికి నరాలకు సోకుతుందన్నారు .ఎం డి టి( బహుళ ఔషధ చికిత్స) ద్వారా వ్యాధి ఆరు నెలల నుండి 12 నెలలకు పూర్తిగా నయమవుతుందని వివరించారు, చర్మంపై రాగి రంగు మచ్చలు ఉండి ఉండదని చికిత్స కోసం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ను సంప్రదించాలని కోరారు ఆశా కార్యకర్తలు , ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు, పి ఎం ఓ మల్లయ్య, డి పి ఎం ఓ ఏరియా నాయక్ లు పాల్గొన్నారు,



# కన్నాల సర్పంచ్ మల్కా రామస్వామి గెలుపు కు కృషి చేసిన గుండేటి రాజేష్ కు సన్మానం

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 17(డిడి 9 వార్త);**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు.. డిసిసి అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యే. పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గం పాలకుర్తి మండల కన్నాల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్కరామస్వామి గెలుపుకు కృషిచేసిన కన్నాల గ్రామ ఇన్చార్జి గుండేటి రాజేష్@ నాగార్జునను ఘనంగా సన్మానించిన కన్నాల గ్రామ సర్పంచ్.. ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు.... మల్కరామస్వామినీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినప్పటినుండి చివరి వరకు గెలిచే వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని గెలుపు కోసం కృషి చేశారన్నారు. కన్నాల గ్రామం లోనే తిష్ట వేసి దీక్షల పనిచేసి అభ్యర్థన గెలిపించి తీసుకొస్తానని కాంగ్రెస్ పెద్దలకు మాట ఇచ్చి గెలిపించడం జరిగింది.. పెద్దల ఆశీస్సులతో గుండేటి రాజేష్@ నాగార్జునను అభినందించడం కూడా జరిగింది.. ఈరోజు కన్నాలలో విజయోత్సవ ర్యాలీ జరిగింది.. ర్యాలీలో సర్పంచ్ మల్కా రామస్వామి.. ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా.. వార్డు సభ్యులు.. మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి.. మాజీ సర్పంచ్ చంద్రకళ..సీనియర్ నాయకులు ఎండి ఫయాజ్ బుర్ర నారాయణ.డాక్టర్ శ్వేత తిరుపతి. యువత.. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పోలింగ్

**భూపాలపల్లి డిసెంబర్ 17( డిడి 9 వార్త )**

జిల్లాలో బుధవారం నాడు నిర్వహించిన రెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల మూడో దశ పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మూడో దశలో భాగంగా కాటారం, మహాదేవ్పూర్, మహముత్తారం, మల్హార్‌రావు మండలాల్లో పోలింగ్ నిర్వహించగా, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు దశలవారీగా ఓటింగ్ శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మూడో దశలో మొత్తం సగటు 84.02 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. కాటారంలో 82.28, మహదేవపూర్ లో 84.38, మహా ముత్తారంలో 86.42, మల్హార్ లో 83.80 పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే



సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.



# కమాన్ పూర్ సర్పంచ్ ను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

కమాన్ పుర్ సర్పంచ్ గా విజయం సాధించిన రంగు సత్య నారాయణ గౌడ్ బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం విజయం సాధించిన రంగు సత్యనారాయణ గౌడ్ ను శాలువాతో సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ వారితో పాటు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్, మల్యాల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా హాస్పటల్ లో ఎల్ బేబి షో పోటీలు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఎల్ బేబీ షో నిర్వహించడం జరిగినది. ఈ పోటిలకు ఆర్జీ. 1 ఉద్యోగుల బాల బాలికలను అందంగా ముస్తాబు చేసి తీసుకొని రావడం జరిగినది. ఈ కార్యక్రమమానికి ఆర్జీ. 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై పోటీలను ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మరియు డాక్టర్ ఎసియంవో అంబిక తెలియజేస్తూ వెల్ బేబి షో పోటీలలో ఆర్జీ.1 నుండి 1 సంవత్సరం నుండి 5 సంవత్సరముల లోపు మంది ఉద్యోగుల బాల బాలికలు చాల ఉత్సాహంగా పాల్గొన్నారని ఈ పోటీల ఎంపికలో పిల్లల వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు ఆకర్షనీయమైన వస్త్రధారణ, అందమైన ముఖ వర్చస్సు, పిల్లల బుడి బుడి అడుగుల సవ్వడి పరిగణలోకి తీసుకొని I ఎంపిక చేయడం జరిగినదని తెలిపారు. బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సేన్స్ పోటీలను వివిధ నిర్వహించడము జరిగినవని తెలిపారు. ఇట్టి ఎంపికయిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రాదనోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎసియంవో అంబిక, డాక్టర్



శ్రీనివాస్ డా : మద్దిలేటి, పద్మ సేవా సెక్రటరి బీనా సింగ్, సేవా జాయింట్ సెక్రటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, సంక్షేమ అధికారి శ్రీనివాస్, మాట్రీ న్ నిర్మల అధిక సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల బీమా చెక్కు అందజేత...

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

మంథని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పథకం కింద క్లెయిమ్ 2లక్షల రూపాయల చెక్కును మంథని యూనియన్ బ్యాంకు మేనేజర్ మనోజ్ చేతుల మీదుగా మంథని విడ్స్ ఆర్గనైజషన్ ఆర్ బి ఐ వారి ఆర్థిక అక్షరాష్యత కేంద్రం కౌన్సిలర్స్ అశోక్, పూజిత, సుధాకర్ వారి సహకారం తో నామిని దేవరకొండ పద్మ కు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పథకం కింద రెండు లక్షల రూపాయల చెక్కుని అందజేశారు, గతం లో ఖాతా దారుడు అయినా దేవరకొండ మల్లయ్య కు విడ్స్ సంస్థ మంథని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారు 436 రూపాయలతో PMJJBY బీమాని యూనియన్ బ్యాంకు లో చేసారు. అనుకోకుండా మల్లయ్య అనారోగ్యం తో కొన్ని రోజుల కిందట మరణించారు ఆ విషయం తెలిసిన మంథని CFL వారు క్లెయిమ్ కి కావాల్సిన పత్రాలను బ్యాంకు లో నామిని ద్వారా సమర్పించారు దాని ద్వారా వెంటనే నామిని కి 2లక్షలు రావడం జరిగింది, దానికి గాను నామిని విడ్స్ స్వచ్ఛంద సంస్థ కి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కి యూనియన్ బ్యాంకు మేనేజర్ గారికి ధన్యవాదములు తెలిపారు అలాగే 18 నుండి 50 సంవత్సరాలు వరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు PMJJBY 18 నుండి 70 సంవత్సరాలు వరకు వున్నా వారు 20 రూపాయల PMSBYని చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ గారు కోరారు ఇవి కుటుంబానికి మనం లేనప్పుడు కుటుంబానికి ఆర్థిక భరోసాని కల్పిస్తాయి అని అన్నారు.

# ఆంజనేయ స్వామికి మొక్కు చెల్లించిన టీడీపీ వార్డు మెంబర్

- **పాల్గొన్న మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ**

**బోనకల్,డిసెంబరు17,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని రావినూతల గ్రామ 12వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని కట్టా శైలజ రైల్వే స్టేషన్ వద్ద గల ఆంజనేయ స్వామి దేవాలయంలో తన మొక్కు చెల్లించుకున్నారు. తాను పోటీలో గెలిస్తే ఆంజనేయ స్వామికి 51 కొబ్బరి కాయలు కొడతా అని మొక్కుకోగా, మంగళవారం వార్డు ప్రజల సమక్షంలో స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రావట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్ గంగూరి రాఘవరావు, వట్టికుండ నవీన్, తాటి వీరభద్రం, ఆలేటి చంద్రయ్య బలగాని కొండ, తూటుపల్లి శ్రీనివాసరావు, వెంకట్రావు, చింతల లక్ష్మణ్ రావు, మల్లెబోయిన శేఖర్, అనిల్, గంగూరి వా



ణి,భాస్కరనేని సరోజినీ కనకాల నిర్మల, బోలగాని సత్యవతి, రాయపూడి సుశీల, ఆలేటి సావిత్రి, మల్లెబోయిన ధన, మంగ మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు





# గృహ శోభ పోటీలకు దరఖాస్తు చేసుకున్న క్వార్టర్లను పరిశీలించిన కమిటీ బృందం...

**పెద్దపెల్లి బ్యూరో డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్జీ. 1 ఏరియాలో పని చేయుచున్న ఉద్యోగుల క్వార్టర్స్ గృహ శోభ పోటీలకు కమిటి బృందం దరఖాస్తు చేసుకున్నవారి క్వార్టర్స్ ను సందర్శించడం జరిగినది. ఇందులో ప్రధానంగా వారి యొక్క ఇంటి ఆవరణ లోని పరిసరాలు మరియు అందమైన పూల మొక్కలు పచ్చని లోగిలిని పరిగణలోకి తీసుకొని ఎంపిక చేయడం జరిగినది. ఇట్టి ఎంపికయిన గృహాలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రాదనోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కమిటి సభ్యులు డిజియం ఎన్విరాన్మెంట్ అధికారి వేణు, డిజియం పారేస్ట్ కర్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

- **నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను సన్మానించనున్న మంత్రి**

**మణుగూరు. డిసెంబర్ 18 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి 18.12.25 గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ లోని తమ క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన ఇటీవల గ్రామ పంచాయతీలకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను ఘనంగా సన్మానించనున్నారని క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సకాలంలో హాజరై మంత్రి గారి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలలో హామీ ఇచ్చిన

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తాం

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి.**

**డి డి 9 వార్త మహబూబాబాద్ బ్యూరో:**

మండలంలో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ వాదులను గెలిపించి చూపించామని ,ఎమ్మెల్యే కాదన్న దుర్మార్గుల పక్షాన ప్రచారం చేసిన పంచాయతీ ఎన్నికలలో గెలిచామని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత రేలా రాజిరెడ్డి ఇంటి వద్ద మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేలా ఆగిరెడ్డి అధ్యక్షతన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిసిసి రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ మాట్లాడుతూ కులాల పేరుతో మతాల పేరుతో పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోట్లాడిన నాయకులను ఓడించాలని చూశారని, ఆ పాచిక పారకుండా ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని అన్నారు.ఈ నెల 14న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను ఓడించాలని ఎన్నో కుట్రలు పన్నారని, పోలీసులతో



ఇండ్లలో సోదాలు నిర్వహించి, అభ్యర్థులను ఫోన్లలో భయభ్రాంతులకు గురి చేశారని అయినా బెదరకుండా ప్రజలు అసలైన కాంగ్రెస్ నాయకులను గెలిపించారని అన్నారు.భూ కబ్జాలు,రియల్ ఎస్టేట్ మాఫియా చేసే వారి మాటలు విని ఎమ్మెల్యే అసలైన నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులే కాదని మండలంలో ప్రచారం చేయడం సిగ్గుచేటని,ఇప్పటికైనా ఎమ్మెల్యే కోరం కనకయ్య తన బుద్ధి మార్చుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులను గుర్తించాలని, లేనియెడల వారి ఉనికికే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ప్రజల కోసమే పనిచేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే మా ధ్యేయమని,ఎన్ని ఇబ్బందులు పెట్టిన అదరక బెదరక ప్రజల కోసమే పని చేస్తామని వాగ్దానం చేశారు.ఓటర్లే దేవుళ్ళని,బూతులు మాట్లాడే నాయకులు బూతులలోనే ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని,ఓటరు దేవుళ్లను ప్రశంసించారు. సిపిఐ, సిపిఎం పార్టీలు,కాంగ్రెస్ నాయకులతో పొత్తు పేరు చెప్పుకొని వారి అడుగులకు మడుగులకు వత్తారని అన్నారు.పది సంవత్సరాల నుండి పనిచేసిన అసలైన కాంగ్రెస్ నాయకులని మండలంలో ఓడించాలని కుట్రలు పన్నారని, ఆవేదన వ్యక్తం చేశారు.బయ్యారం సర్పంచ్ గా గుగులోత్ శాంతి,జగ్గుతండ సర్పంచ్ గా బొల్లి జయంతి వెంకటకృష్ణ లను గెలిపించారని,బయ్యారం పంచాయతీలో ఏడు వార్డులు,జగ్గు తండా పంచాయతీలో ఆరు వార్డులు గెలుపొంది బయ్యారం ఉప సర్పంచ్ గా ఏనుగుల ఉమా,జగ్గు తండా ఉప సర్పంచ్ గా గుంజా వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మా గెలుపు పట్ల వ్యతిరేకంగా ఉన్నారని దీనిపై రాష్ట్ర పిసిసికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు క లిసి తమ ఆవేదన తెలుపనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని కోరారు. రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ జెండా మండలంలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో కులాల రాజకీయాలు మాని,అందరి కులం మనదేనని అందరం ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.రెండు పంచాయతీల విజయంలో మహిళల ముఖ్య పాత్ర పోషించారని,ఈ గెలుపులో నాయకులు మాడే బాబు, నామ బాబురావు,గుంజ శివ,కొండపల్లి లక్ష్మి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,రెంటాల ఇంద్రారెడ్డి,నంద గిరి భద్రయ్య, పెద్దినేని వెంకటేశ్వరరావు, తగిర సత్తిరెడ్డి గెలుపు బాటలో ముఖ్యపాత్ర వహించారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీల వార్డు సభ్యులు సునీత,బట్టు ఉమ, భానోత్ అజయ్,పెద్దినేని శాంత,ఎట్టి సరిత ,వట్టం సావిత్రి,కాంద్రాతి రాకేష్,స్వాతి,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు అందజేత..

- **మానవత్వం చాటుకున్న పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం ..**

**పినపాక, డిసెంబర్ 17 (డి డి 9 వార్త)**

పినపాక:అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం వంట సామగ్రి,నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు.పినపాక సర్పంచ్ అరిగెల అలివేలు చేతుల మీదుగా ఈ వితరణ అందజేశారు. కాగా మండల కేంద్రం పినపాక గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఓ ఇల్లు దగ్ధమైన విషయం విధితమే.ఈ నేపథ్యంలో ఆ ఇంటిలో నివాసం ఉంటున్న చేరాల సాయి కుమార్ కు సంబంధించిన గృహ ప్రకరణాలు, వంట సామాగ్రి, దుస్తువులు దగ్ధమయ్యాయి.తొలుత ఈ విషయం తెలుసుకున్న గొడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ అలివేలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కొడిరెక్కల సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీగ్రామ నాయకులు గొట్టెముక్కుల స్వతంత్ర రెడ్డి,వైఎస్ ఆర్,సతీష్,దస్తగిరి,యూత్ నాయకులు శ్రీను,ఉపేందర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించిన వాసవి నగర్ కమిటీ

**మణుగూరు. డిసెంబర్ 17 (డి డి 9వార్త)**

మణుగూరు మండలం సమితిసింగారం మేజర్ గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కలబోయిన.మాధవ రావు, ఉప సర్పంచ్ గాండ్ల.సురేష్,15వ వార్డు సభ్యులు మూన్.తిరుమల గార్లను బుధవారం నాడు వాసవి నగర్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ & ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ..సమితి సింగారం గ్రామపంచాయతీని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుగారి సహకారంతో సమస్యలు లేని పంచాయతీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & మాజీ సర్పంచ్ దొబ్బల. వెంకటప్పయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. గణేష్ రెడ్డి, బొజ్జా. త్రిమూర్తులు, భాగం. రవి, ఎస్ కె. అబ్దుల్లా మరియు వాసవి నగర్ కమిటీ సభ్యులు కత్తి.రాము,నరసింహారావు, అరవింద్ కుమార్,ప్రభాకర్, మురారి తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ భర్త

## ఈ సారైనా ట్యాగ్లైన్ మారేనా

### భార్య (సర్పంచ్)స్థానంలో భర్త పెత్తనం కి ముగింపు పలికేనా

గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఒక కీలక ప్రశ్న ప్రజలను వెంటాడుతోంది. ఎన్నికల్లో గెలిచింది మహిళా సర్పంచ్ అయినా, అధికారాలు మాత్రం భర్తల చేతుల్లోనే ఉంటున్నాయన్న ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి. గ్రామాభివృద్ధి పనులు, సమావేశాలు, అధికారులతో సంప్రదింపులు—అన్నింటిలోనూ భర్తలే ముందుండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా సర్పంచ్ పేరు మీద పాలన సాగుతూ, వాస్తవంగా నిర్ణయాలు ఇతరులు తీసుకుంటే రిజర్వేషన్ ఉద్దేశ్యం నెరవేరదని సామాజికవేత్తలు అంటున్నారు. అయితే కొన్ని చోట్ల మహిళా సర్పంచ్‌లు స్వయంగా బాధ్యతలు చేపట్టి, పారదర్శకంగా పాలన సాగిస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న ఉదాహరణలూ ఉన్నాయి. కాబట్టి సమస్య వ్యక్తుల ధోరణిలో ఉందా? వ్యవస్థ లోపమా? అన్నది చర్చనీయాంశం. మహిళా ప్రతినిధులకు అవగాహన, స్వతంత్రత కల్పిస్తేనే గ్రామ పాలనలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్న అభిప్రాయం బలపడుతోంది.

- **స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల స్థానంలో (పెత్తనం) ఎవరిది.. . ...?**
- **ఏజెన్సీ గ్రామంలో ఎదురవుతున్న ప్రశ్న..**
- **కొంతమంది వ్యక్తుల కనుసైగులో అధికారులు, ఉండేలా ...?**
- **సర్పంచుల ప్రమాణ స్వీకారం అయిన తర్వాత ఏమి జరుగుతుందో వేసి చూడాలి...**

**పినపాక, డిసెంబర్ 17 (డి డి 9 వార్త) ఆర్బి..**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు గెలుపొందిన చోట్ల, వారి స్థానంలో భర్తలు లేదా కుటుంబ సభ్యులు, పెత్తనం చెలాయిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో




**రాజ్యాంగం ఏమి చెబుతోంది. ? వాస్తవంలో ఏమి జరుగుతోంది?"**

అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం, ప్రజలు ఓటు వేసింది ఎన్నికైన మహిళా అభ్యర్థికే. ఆమెనే ప్రజాప్రతినిధి, ఆమెకే అన్ని అధికారాలు, బాధ్యతలు చెందుతాయి. పంచాయతీ రాజ్ చట్టాలు కూడా స్పష్టంగా ఎన్నికైన సర్పంచ్ లేదా సభ్యుడే పాలనా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొంటాయి. భర్తలకు లేదా ఇతరులకు అధికారికంగా ఎలాంటి హోదా ఉండదు. "సర్పంచ్ భర్త" అనే పదానికి చట్టబద్ధమైన గుర్తింపు లేదు. కాబట్టి భర్తలు అధికారాన్ని వినియోగించడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. కానీ ఏజెన్సీ గ్రామాల్లో పరిస్థితి భిన్నంగా ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. మహిళా అభ్యర్థుల పేరుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని, వారి చాటున భర్తలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పనుల కేటాయింపుల్లో వివక్ష, పథకాల లబ్ధిలో ఒత్తిళ్లు, వ్యక్తిగత లాభాల కోసం అధికార దుర్వినియోగం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల గ్రామాల్లో భయం, అనిశ్చితి వాతావరణం నెలకొంటోంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుంది. మహిళా రిజర్వేషన్ ఉద్దేశం నెరవేరకుండా, కేవలం పేరు కోసం మహిళలు, అధికారంలో కుటుంబ ఆధిపత్యం అన్న భావన బలపడుతుంది. ఇది మహిళల రాజకీయ సాధికారతకే కాకుండా, స్థానిక పాలన నాణ్యతకూ హానికరం. కాబట్టి అధికారులు ఎన్నికైన మహిళా ప్రతినిధులతోనే వ్యవహరించాలి. భర్తల జోక్యాన్ని అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా చట్టబద్ధంగా అధికారంలో ఉన్న అభ్యర్థినే ప్రశ్నిస్తూ, జవాబులు కోరాలి. అప్పుడే రాజ్యాంగ ఆత్మ నిలిచి, స్థానిక పాలన ప్రజల చేతుల్లో నిజంగా ఉంటుందని ప్రజల యొక్క సూచన...

**ప్రతినిధుల స్థానంలో భర్తలు పెత్తనం అయితే....? ఎలాంటి చర్యలు ఉంటాయి..**

పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన మహిళా ప్రతినిధుల స్థానంలో భర్తలు పెత్తనం చెలాయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. రాజ్యాంగం, పంచాయతీ రాజ్ చట్టాల ప్రకారం ఎన్నికైన అభ్యర్థికే అధికారాలు ఉంటాయి. భర్తలకు ఎలాంటి అధికార హోదా ఉండదు. అయినా వారు నిర్ణయాలు తీసుకుంటే అది అధికార దుర్వినియోగంగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో '' జిల్లా కలెక్టర్ లేదా పంచాయతీ రాజ్ అధికారులు'' విచారణ చేపట్టవచ్చు. ఎన్నికైన మహిళా సర్పంచ్ తన అధికారాలను ఇతరులకు అప్పగించినట్టు నిరూపితమైతే, హెచ్చరికలు, నోటీసులు, సస్పెన్షన్ వరకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. భర్తలు ప్రజలను బెదిరించడం, పథకాలలో అక్రమ జోక్యం చేయడం, లంచాలు తీసుకోవడం వంటి ఆరోపణలు నిజమైతే ఐపీసీ/బీఎన్ఎస్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు, గ్రామ పంచాయతీ రద్దు లేదా ప్రత్యేక అధికారిని నియమించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి భర్తల పెత్తనం చట్టవిరుద్ధం. ప్రజలు ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం కఠినంగా స్పందించే అధికారం కలిగి ఉందని నిపుణులు అంటున్నారు.....



## గోవిందాపురం(ఏ) గ్రామ సర్పంచ్ ని సన్మానించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి

**మధిర,డిసెంబరు17,(డీడీ9 వార్త):**

ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని గోవుండాపురం(ఏ) గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా విజయం సాధించిన ఈస్రం కరుణని ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ సర్పంచ్లుగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించడం తమ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజాపాలనకు నిదర్శనమని తెలిపారు. మండలం నుంచి గెలుపొందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పాలకవర్గాలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుండగా, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు,పలువురు గ్రామ కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు.

## ఓదెల మండలంలో మూడోవ విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల జాబితా

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త):**

మొత్తం: 22
కాంగ్రెస్: 18
బి.ఆర్.ఎస్: 03
బీజేపీ: 01
ఇతరులు: 0

1. అబ్బిడిపల్లి నరసింహ రెడ్డి (కాంగ్రెస్)
2. భయమ్మపల్లి పదాల రాజు (కాంగ్రెస్)
3. భీమరపల్లి రంగు మల్లేష్ (కాంగ్రెస్)
4. గోపరపల్లె మద్దెన రవి (బిఆర్ఎస్)
5. గూడెం చీట్ల రాము (కాంగ్రెస్)
6. గుంపుల ఉరగొండ వినయ్ (కాంగ్రెస్)
7. గుండ్లపల్లి పుప్పాల శంకర్ (కాంగ్రెస్)
8. హరిపురం విజయ (బి.ఆర్.ఎస్)
9. ఇందుర్తి కంకణాల భాస్కర్ రెడ్డి (కాంగ్రెస్)
10. జీలకుంట రాగిడి మంగ (బీజేపీ)
11. కనగర్తి చొప్పరి సంధ్య (కాంగ్రెస్)
12. కొలనూరు కనకయ్య (కాంగ్రెస్)
13. కోమీరే లింగా రెడ్డి (కాంగ్రెస్)
14. లంబాడిపల్లి నిమ్మ నాయక్ (కాంగ్రెస్)
15. మడక ఆవుల ప్రసాద్ (కాంగ్రెస్)
16. నాంసానిపల్లి గంగిశెట్టి ప్రభాకర్ (కాంగ్రెస్)
17. ఓదెల
18. పిట్టల ఎల్లయ్యపల్లి పిట్టల (కాంగ్రెస్) ఏకగ్రీవం
19. పోతకపల్లి అంబాల కొమురయ్య (కాంగ్రెస్)
20. రూపు నారాయణపేట బొంగోని శ్రీనివాస్ (కాంగ్రెస్)
21. శనగొండ జిల రాజు (బి.ఆర్.ఎస్)
22. ఉప్పరపల్లి పల్లె పద్మ (కాంగ్రెస్)

## పెద్దపల్లి మండలం లో 30 గ్రామాల సర్పంచ్ లు వీరే

**మంథని డిసెంబర్ 17 (డిడి 9 వార్త);**

1) అందుగులపల్లి గుర్రపు అంజయ్య (కాంగ్రెస్)
2) దేవునిపల్లి బొక్కల రేఖ(కాంగ్రెస్).
3) రంగాపూర్ గంట రమేష్ (కాంగ్రెస్)
4) సబ్బితం నూనె సరోజన(కాంగ్రెస్).
5) రాఘవపూర్ తాడి చెట్టు చామంతి శ్రీకాంత్ (బి ఆర్ ఎస్)
6) గౌరెడ్డిపేట కొమ్ము సుజాత అభిలాష్ (కాంగ్రెస్)
7) ముత్తారం నల్లగొండ కుమార్(కాంగ్రెస్).
8) గుర్రాంపల్లి తొగరి సంపత్(కాంగ్రెస్).
9) మారేడుగొండ గుర్రం దేవేంద్ర నాగరాజు (కాంగ్రెస్).
10) రాంపల్లి కాంగ్రెస్ ఏకగ్రీవం కనపర్తి సంపత్ రావు
11) హన్మంతునిపేట మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్).
12) బోజన్నపేట బండారి త్రివేణి అనిల్ (కాంగ్రెస్ )
13) చీకురాయి ఓదెల శ్రీనివాస్ (కాంగ్రెస్)
14) కొత్తపల్లి పెరిక రిబిక సంతోష్ (కాంగ్రెస్)
15) మూలసాల జక్కుల శ్వేత (కాంగ్రెస్)
16) పెద్దబొంకూర్ కలువల తిరుపతి (కాంగ్రెస్)
17) పెద్దకల్వల నర్ల పోలు రాజు (కాంగ్రెస్)
18) నిమ్మనపల్లి వేల్పుల రమేష్(బిజెపి).
19) నిట్టూర్ ఆకుల సువర్ణ శ్రీనివాస్ (బీఆర్ఎస్).
20) తుర్కలమద్దికుంట గోగు రాజయ్య (కాంగ్రెస్)
21) కాసులపల్లి గద్దల రాజశేఖర్(స్వతంత్ర).
22) పాలితం వెలిచాల రాజయ్య (కాంగ్రెస్)
23) గోపయ్యపల్లి అంజి నాయక్ (కాంగ్రెస్).
24) కాపులపల్లి మ్యాడాగోనా మల్లేష్ (కాంగ్రెస్)
25) కనగర్తి ఎడెల్లి శ్రీదేవి శంకర్ (కాంగ్రెస్).
26) రాగినేడు సోమా కుమార్ (కాంగ్రెస్)
27) బ్రాహ్మణపల్లి మేకల రోజారాణి విజయ్ (స్వతంత్ర టీఆర్ఎస్ మద్దతు).
28) అప్పన్నపేట అరె సంతోష్ (కాంగ్రెస్ )
31) బొంపెల్లి దాడి మౌనిక సంతోష్ (బిజేపీ
32) కుర్మపల్లి గొర్రె లక్ష్మి రాజయ్య (బీఆర్ఎస్).

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
గురువారం
18-12-2025

# మోరుమూరు జీపీ కాంగ్రెస్ కైవసం

- ఓబీసీ ఉపాధ్యక్షుడు దుర్గా సారథ్యంలో విజయం
- ఏడు వార్డ్ లో హస్తం విజయభేరి
- 137 ఓట్ల తో మడకం సుభద్ర గెలుపు



**వాజేడు,డిసెంబర్ 18,(డిడి9 వార్త)**

మోరుమూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించింది. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లె దుర్గారావు సారథ్యంలో సాగిన వ్యూహాత్మక ప్రచారం, పార్టీ శ్రేణుల ఐక్యత, ప్రజలతో నేరుగా మమేకమవడం కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి. ఫలితంగా ఏడు వార్డుల్లో హస్తం విజయభేరి మోగి కాంగ్రెస్ అభ్యర్థి మడకం సుభద్ర 137 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో బిఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

మోరుమూరు గ్రామపంచాయతీలో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం కొనసాగగా కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపి బిఆర్ఎస్ కి అనుకూలంగా ఉన్న రాజకీయ పరిస్థితిని దుర్గారావు ఒక్కడే అంత భారం తన భుజాలపై వేసుకుని మార్చేశారు. ఈ ఫలితం కేవలం ఎన్నికల గెలుపు మాత్రమే కాకుండా, మోరుమూరు రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచింది

ఈ విజయం ద్వారా కాంగ్రెస్ జెండా మోరుమూరులో గర్వంగా ఎగిరింది,మల్లె దుర్గా రావు పేరు స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది.







# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**మణుగూరు. డిసెంబర్ 17 (డి డి 9వార్త)**

మణుగూరు మండలం లోని కూనవరం గ్రామంలో గల అయ్యప్ప స్వామి పీఠం నందు బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కాశి గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములంతా అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి అభిషేకంతో పాటు పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనలు, భక్తి గీతాలు, శరణు ఘోష లతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు శ్రీను స్వామి,నాగేశ్వరరావు స్వామి, రాజు స్వామి,సంతోష్ స్వామి, సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఊరట

- అనర్హత పిటిషన్‌ను కొట్టివేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- నిరాశలో ఉపఎన్నిక ఆశావహులు, బీఆర్ఎస్ శ్రేణులు
- పినపాకను వదిలి భద్రాచలంపై కన్నేసిన రేగా కాంతారావుకు షాక్

**భద్రాచలం, డిసెంబర్ 17 (డిడి9 వార్త)**

భద్రాచలం నియోజకవర్గ రాజకీయాల్లో గత కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై దాఖలైన పార్టీ పిరాయింపు పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం కొట్టివేశారు. అనేక దఫాలుగా సాగిన విచారణ అనంతరం, ఆయనపై అనర్హత వేటు వేయడానికి తగిన ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ స్పీకర్ 'క్లీన్ చిట్' ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే వెంకట్రావు వర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆశావహుల ఆశలు అడియాశలు**

ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని, తద్వారా భద్రాచలంలో ఉపఎన్నిక వస్తుందని ఆశించిన రాజకీయ నిరుద్యోగులకు, ఆశావహులకు ఈ తీర్పు మింగుడుపడటం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఇది గట్టి ఎదురుదెబ్బగానే భావిస్తున్నారు. పినపాక కంటే భద్రాచలంపైనే ఎక్కువ దృష్టి సారించి పర్యటనలు చేసిన ఆయన వ్యూహాలకు స్పీకర్ తీర్పుతో బ్రేక్ పడింది.

**అప్పుడే చెప్పా.. నాదే విజయం - తీర్పుపై ధీమాగా ఎమ్మెల్యే**

మొదటి నుండి ఈ విషయంలో తాను నిర్దోషినని, తీర్పు తనకు అనుకూలంగా వస్తుందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ధీమా వ్యక్తం చేస్తూ వచ్చారు. "ఒకవేళ ఎన్నికలు వచ్చినా ప్రజలు నా వైపే ఉంటారు, మళ్ళీ నేనే గెలుస్తాను" అనే ధైర్యంతో ఉన్న ఆయనకు స్పీకర్ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది.

**సందిగ్ధంలో రాజకీయ ప్రయాణం?**

సాంకేతికంగా ఊరట లభించినప్పటికీ, ఎమ్మెల్యే వెంకట్రావు రాజకీయ స్థితిపై నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఆయన, ప్రస్తుతం ఆ పార్టీకి దూరంగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. స్పీకర్ తీర్పుతో పదవికి ఢోకా



లేకపోయినా, ఆయన ఏ పార్టీ ఎమ్మెల్యే అని చెప్పుకోలేని విచిత్ర పరిస్థితి నెలకొందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతానికి భద్రాచలంలో ఉపఎన్నిక ముప్పు తప్పడంతో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గీయులు ఊపిరి పీల్చుకున్నారు.

# భద్రాచలంలో గ్యాంగ్ వార్

- పట్టపగలే దారుణ హత్య
- నడిరోడ్డుపై సీసాలు,స్క్రూడ్రైవర్ తో మూకుమ్మడి దాడి
- ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మొదలైన వాగ్వాదం
- విచక్షణ కోల్పోయి ప్రాణం తీసిన వైనం
- స్క్రూడ్రైవర్,సీసాలతో పొడిచి,వేటాడి చంపిన రౌడీమూకలు..
- భయం గుప్పిట్లో భద్రాచల వాసులు

**భద్రాచలం, డిసెంబర్ 17 (డి డి9 వార్త)**

రాముడు నడిచిన పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం రక్తసిక్తమైంది. రౌడీమూకలు బరితెగించి నడిరోడ్డుపై జనం చూస్తుండగానే అత్యంత కిరాతకంగా ఒక వ్యక్తిని మారణాయుధాలతో దాడి చేసి సీసాలతో అతి కిరాతకంగా పొడిచి ప్రాణాలు తీశారు,


వివరాల్లోకి వెళితే పాల్వంచకు చెందిన సజ్జ రవి అనే వ్యక్తి భద్రాచలం, రాజుపేటలోని తన బంధువుల ఇంటికి వచ్చారు. తన మిత్రుడు బుధవారం పనుల నిమిత్తం రోడ్డుపై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం బైక్‌ను స్వల్పంగా ఢీకొట్టింది. దీంతో ఈ చిన్నపాటి ప్రమాదం కాస్తా ఇరువురు మధ్య వాగ్వాదానికి దారితీసింది దీంతో సజ్జ రవి అక్కడకు వచ్చి మాట్లాడుతుండగానే అతని పై రౌడీ మూకలు రెచ్చిపోయారు దాడి కి దిగారు

కిరాతకంగా వేటాడి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మూకుమ్మడిగా సజ్జ రవి ని బీర్ సీసాలతో పొడిచి, మారణాయుధాలతో విచక్షణారహితంగా కొట్టారు. ఈ దారుణ దాడిలో రవి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఘర్షణలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది

వరుస హత్యలతో భద్రాచలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అరాచక శక్తుల ఆగడాలకు అడ్డూ లేకుండా పోయింది దీంతో సామాన్యులు రోడ్ల పై తిరగాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది

**అనాథలైన ముగ్గురు కుమార్తెలు**

మృతుడు సజ్జ రవికి ముగ్గురు ఆడపిల్లలు. కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రి కళ్ళముందే విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ చిన్నారులు కన్నీరుమున్నీరవుతున్నారు. "మా నాన్నను పొట్టనబెట్టుకున్న వారిని కఠినంగా శిక్షించండి" అంటూ ఆ కుటుంబం రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలచి వేసింది.






ఈ ఇరు వర్గాల ఘర్షణలో తీవ్రంగా గాయపడినవారిని అత్యవసర వైద్య కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి నిందుతులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.






# పంచాయితీలు హస్త గతం

## రేవంత్ వ్యూహం

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తుది దశ పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి తన రాజకీయ బలాన్ని నిరూపించుకుంది. గ్రామస్థాయిలో కాంగ్రెస్ లోతుగా చొచ్చుకుపోయిందనే విషయానికి తుది విడత ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా నిలిచాయి. ముఖ్యంగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం కాంగ్రెస్ ఘన విజయం సాధించగా, అనేక చోట్ల బీఆర్ఎస్ దరిదాపుల్లో కూడా కనిపించకపోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది.

- హైదరాబాద్, డిడి 9 వార్త

- తుది దశ పోరులో కాంగ్రెస్ విజయం
- గ్రామ రాజకీయాల్లో సత్తా చాటిన కాంగ్రెస్
- రేవంత్ పాలనపై ప్రజల్లో పెరిగిన నమ్మకం
- ఏజెన్సీ ప్రాంతాల నుంచీ మేజర్ పంచాయతీల వరకూ కాంగ్రెస్ జైత్రయాత్ర

రాష్ట్రవ్యాప్తంగా

**3,752** గ్రామపంచాయతీలు

**28,410** వార్డు స్థానాలు

### వ్యూహాత్మకంగా నడిచిన కాంగ్రెస్ ఎన్నికల యుద్ధం

మొదటి విడత పంచాయితీ ఎన్నికల నుంచే కాంగ్రెస్ విజయదుందుభి మోగించింది. ఆ ఉత్సాహాన్ని తుది దశ వరకు కొనసాగిస్తూ, ఎక్కడా వెనుకడుగు వేయకుండా కాంగ్రెస్ తన గ్రాఫ్‌ను అమాంతంగా పెంచుకుంటూ పోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి మంత్రిని పంచాయితీ ఎన్నికల ఇంచార్జ్‌లుగా నియమించి, ఆయా జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కలిసి నిరంతర మానిటరింగ్ చేపట్టారు. ఎన్నికల చివరి నిమిషం వరకు సంబంధిత ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులను అక్కడే ఉంచి పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షించారు. ప్రచారంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పూర్తిగా సఫలమైందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమన్వయంతో కూడిన వ్యూహమే కాంగ్రెస్ విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.

### ఎన్నికల వివరాలు... రాష్ట్రవ్యాప్త గణాంకాలు

మూడో విడత పోలింగ్ బుధవారం మధ్యాహ్నం 1 గంటకు ప్రశాంతంగా ముగియగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.

### మూడో విడతలో నోటిఫికేషన్ ఇచ్చిన 4,159 గ్రామపంచాయతీల్లో...

- 394 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి,
- 11 పంచాయతీల్లో నామినేషన్లు లేకపోవడంతో ఎన్నికలు జరగలేదు,
- 2 పంచాయతీల్లో హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియ నిలిచింది.
- మొత్తంగా మూడు విడతల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 7,000కు పైగా గ్రామపంచాయతీలు దక్కే అవకాశం ఉందని, బీఆర్ఎస్ పార్టీ సుమారు 3,500 పంచాయతీలకు పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తోందని అంచనా వేయబడుతోంది.

తుది దశ పోరులో కాంగ్రెస్ విజయం సాధించింది.వార్డ్ మెంబర్లలో కూడా ఎనలేని మెజారిటీ కనబరిచింది,ముఖ్యంగా బిఆర్ఎస్ ఆధిపత్య ప్రాంతాల్లో సైతం కాంగ్రెస్ జండా ఎగురవేసింది,బీఆర్ఎస్ కంచుకోటగా చెప్పుకునే ప్రాంతాల్లో సైతం కనీసం బిఆర్ఎస్ సర్పంచ్ లను కాదు కదా పూర్తి స్థాయిలో వార్డ్ మెంబర్స్ ని సైతం కైవసం చేసుకోలేకపోయింది,కాంగ్రెస్ గెలుపొందిన అభ్యర్థుల్లోనే కాకుండా, మేజర్ గ్రామపంచాయతీల్లో కూడా వార్డ్ మెంబర్లు అత్యధికంగా సొంతం చేసుకోవడం విశేషం,కాంగ్రెస్ గ్రామాల్లో పూర్తిస్థాయి పట్టు సాధించిందనే చెప్పవచ్చు ఈ విజయంతో ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడిందని సూచిస్తోంది. ముఖ్యమంత్రి మొదటి నుంచీ చెబుతున్నట్టుగానే కాంగ్రెస్ తిరుగులేని విజయాన్ని తన ఖాతాలో వేసుకుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### తెలంగాణ పంచాయతీ ఎన్నికల ఫలితాలు..

| దశ /మద్దతు పార్టీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | భాజపా | ఇతరులు |
|---|---|---|---|---|
| తొలి దశ 4227 /4236 | 2331 | 1168 | 189 | 539 |
| రెండో దశ 4325 /4332 | 2245 | 1188 | 268 | 624 |
| మూడో దశ 4145 /4159 | 2246 | 1162 | 246 | 491 |
| మొత్తం 12697 /12727 | 6822 | 3518 | 703 | 1654 |







# వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ హవా

- **మేజర్ పంచాయితీ లో తాటి సరస్వతి ఘన విజయం**
- **342 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ జయకేతనం**
- **సర్పంచ్ అభ్యర్థుల్లో 8 కాంగ్రెస్, 3 బిఆర్ఎస్, 3 స్వతంత్రులు గెలుపు**
- **వార్డ్ మెంబర్స్ లోనూ కాంగ్రెస్ హవా**

**వెంకటాపురం, డీడీ 9 వార్త :** వెంకటాపురం మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని చాటుకుంది. మండల కేంద్రంగా ఉన్న వెంకటాపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాటి సరస్వతి 342 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.దీంతో మండల అధ్యక్ష కార్యదర్శులు చిడెం మోహన్ రావు,సయ్యద్ హుస్సేన్ లు ప్రజా తీర్పు గా అభివర్ణించారు

అదేవిధంగా వార్డు సభ్యుల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ బలం స్పష్టంగా కనిపించింది. మొత్తం వార్డుల్లో 8 మంది కాంగ్రెస్, 3 మంది బిఆర్ఎస్, 3 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ఈ ఫలితాలు గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. వెంకటాపురం మండలంలో ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో బలమైన పునాదిని కల్పించాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలపై సాగిన ప్రచారం, స్థానిక నాయకత్వంపై విశ్వాసం, పార్టీ శ్రేణుల సమన్వయమే ఈ ఘన విజయానికి ప్రధాన కారణమని చెబుతున్నారు. ఈ విజయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చనుందని స్పష్టమవుతోంది.

## వెంకటాపురం మేజర్ పంచాయతీ పరిధిలో 14 వార్డులకు గాను గెలిచిన అభ్యర్థుల వివరాలు...

1 వ వార్డ్ – సరోజిని ( బిఆర్ఎస్ )
2 వ వార్డ్ – రాజేష్ ( ఇండిపెండెంట్ )
3 వ వార్డ్ – షేక్ షరీఫ్ ఉద్దీన్( సన్నీ) ( కాంగ్రెస్ )
4 వ వార్డ్ – అంకాల జానకమ్మ( బి ఆర్ ఎస్ )
5 వ వార్డ్ – ముత్తినేని లక్ష్మి అనూష ( బి ఆర్ ఎస్ )
6 వ వార్డ్ – మార్త రవి ( ఇండిపెండెంట్)
7 వ వార్డ్ – కలకోట రమాదేవి ( ఇండిపెండెంట్ )
8 వ వార్డ్ – గుర్రం రామారావు ( కాంగ్రెస్ )
9 వ వార్డ్ – కొండా రవళి ( కాంగ్రెస్)
10 వ వార్డ్ – రెడ్డిచర్ల నరసింహారావు ( కాంగ్రెస్ )
11 వ వార్డ్ – పంది నాగేశ్వరరావు( కాంగ్రెస్ )
12 వ వార్డ్ – లోడిగా అనూష ( కాంగ్రెస్)
13 వ వార్డ్ – యానక ప్రసాద్ ( కాంగ్రెస్)
14 వ వార్డ్ – సోలం కుమారి( కాంగ్రెస్)





## గ్రామపంచాయతీల వారీగా ఫలితాలు

వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి:

1. ఆలుబాక – బిఆర్ఎస్
2. భోదపురం – సిపిఎం
3. అబ్బాయి గూడెం – స్వతంత్ర
4. సురవీడు – టిఆర్ఎస్
5. ఏదిరా – కాంగ్రెస్
6. రామచంద్రాపురం – కాంగ్రెస్
7. చొక్కాల – టిఆర్ఎస్
8. వీరభద్రారం – టిఆర్ఎస్
9. పాత్రపురం – కాంగ్రెస్
10. ఉప్పెడు వీరాపురం – కాంగ్రెస్
11. బీసీ మర్రిగూడెం – కాంగ్రెస్
12. నూగురు – కాంగ్రెస్
13. బెస్తగూడెం – కాంగ్రెస్
14. మరికాల – కాంగ్రెస్
15. రాశిపెల్లి – కాంగ్రెస్
16. తిప్పాపురం – కాంగ్రెస్

